వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

– కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

అశ్వారావుపేట(ములకలపల్లి), జనవరి 16 : రోగులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ వైద్యులను ఆదేశించారు. ములకలపల్లి మండలం మంగపేట పీహెచ్‌సీ ఆసుపత్రిని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని, మాతా, శిశు సంరక్షణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టంచేశారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అక్కడ నుంచి రామానుజపురంలో ఇటుకల తయారీకేంద్రం, నర్సరీలను సందర్శించారు. ఇటుకల తయారీ విధానం, వ్యయం, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలు వివరాలు, తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు సేకరించారు. మొక్కల నాణ్యతకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

18న నవోదయ ప్రవేశ పరీక్ష

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, జనవరి 16 : 2025-26 సంవత్సరంలో పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 18వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగనున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. 8 పరీక్షా కేంద్రాల్లో జిల్లా నుంచి 1,462 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. అశ్వారావుపేట జడ్పీహెచ్ఎస్(బీ), ఎస్ఎన్ఎం జడ్పీహెచ్ఎస్ కొర్రాజుల గుట్ట భద్రాచలం, జీహెచ్ఎస్ భద్రాచలం, జీహెచ్ఎస్ బూర్గంపాడు, జీహెచ్ఎస్ ఇల్లెందు, ఎస్సీహెచ్ఎస్ ఇల్లెందు, జీహెచ్ఎస్ బాబూక్యాంప్, జీహెచ్ఎస్ చుంచుపల్లిలో పరీక్ష జరుగుతుందని, ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు తమకు కేటాయించిన కేంద్రాన్ని ముందు రోజే గుర్తించాలన్నారు. గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, మరింత సమాచారం కోసం 9989029431ని సంప్రదించాలని కోరారు.

20న ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటీస్ మేళా

బూర్గంపహాడ్, జనవరి 16: ఐటీఐ ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు జిల్లా పరిధిలోని వివిధ పరిశ్రమల్లో ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహిస్తున్నట్లు కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తొలుత www.apprenticeshipindia.org.inలో నమోదు చేసుకుని నకలు కాపీని, బయోడేటా ఫారం, సంబంధిత విద్యార్హత ధృవపత్రాలు జతచేసి మండల పరిధిలోని కృష్ణసాగర్ ఐటీఐ కళాశాలలో 20వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే అప్రెంటీస్ మేళాకు హాజరుకావాలని కోరారు.

మందుపాతర పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

కొత్తగూడెం ప్రగతి మైదానం, జనవరి 16 : మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఇద్దరు జవాన్లకు గాయాలైన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో కోబ్రా బెటాలియన్‌కి చెందిన జవాన్లు సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జవాన్లు చప్టా మీదకు రాగానే దాని కింద మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. దీనిని తోటి జవాన్లు క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు.

పోటెత్తిన మిర్చి

ఖమ్మం ఏఎంసీకి ఒకేరోజు 20 వేల బస్తాలు తెచ్చిన రైతులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 16 : ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈ సీజన్‌లో అత్యధికంగా ఒకేరోజు రైతులు సుమారుగా 20 వేల మిర్చి బస్తాలను తీసుకురావడంతో ఒక్కసారిగా మిర్చి యార్డు ఎర్రబంగారంతో కళకళలాడింది. వరుసగా ఆరు రోజుల సెలవుల అనంతరం గురువారం తిరిగి యార్డులో క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. ఉదయం జెండాపాట సమయానికి ఖమ్మం జిల్లా రైతులతోపాటు పొరుగు జిల్లాల రైతులు భారీగా పంటను తీసుకొచ్చారు. ప్రస్తుతం మిర్చి సీజన్ ప్రారంభం కావడంతో రాబోయే రోజుల్లో పంటకు మరింత ధర తగ్గుతుందనే ఉద్దేశంతో రైతులు ఒకేసారి పంటను తీసుకొచ్చారు. అనంతరం జరిగిన జెండాపాటలో తేజా రకం కొత్త మిర్చి పంటకు క్వింటా గరిష్ట ధర రూ.15,400 పలికింది. మధ్య ధర రూ.14 వేలుగా, కనిష్ట ధర రూ.5,500గా నమోదయ్యాయి. తాలు రకం పంటకు గరిష్ట ధర క్వింటాకు రూ.7 వేలు పలికింది. ఏసీ రకం పంటకు రూ.14 వేల గరిష్ట ధర నిర్ణయించి మిర్చి ఖరీదుదారులు కొనుగోలు చేశారు. మార్కెట్లో క్రయవిక్రయాల ప్రక్రియను మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గ్రేడ్ టూ అధికారి సృజన్‌బాబు, అసిస్టెంట్ సెక్రటరీ వీరాంజనేయులు

ఖమ్మం ఏఎంసీ మిర్చి యార్డుకు రైతులు పెద్ద సంఖ్యలో తీసుకొచ్చిన మిర్చి బస్తాలు

ఎలాంటి తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి

అదనపు కలెక్టర్ వేణు

సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

మణుగూరు టౌన్, జనవరి 16: ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్న నాలుగు పథకాలకు సంబంధించిన సర్వేను అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పూర్తి చేయాలని, అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం, కట్టు మల్లారం పంచాయతీల్లో జరుగుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలకు అర్హులైన వారి వివరాలు నమోదు చేయడంలో అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని, సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.

క్రీడా ప్రాంగణం.. నిరుపయోగం!

నిర్వహణ లేకపోవడంతో తప్పపట్టిన క్రీడా పరికరాలు, సామగ్రి

చెత్తాచెదారంతో దర్శనమిస్తున్న నర్సాపురం క్రీడా ప్రాంగణం

నిరుపయోగంగా మారిన జూలూరుపాడులోని క్రీడా ప్రాంగణం

జూలూరుపాడు, జనవరి 16 : గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువతను, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం మండలంలోని నర్సాపురం-దండుమిట్టతండాల మధ్య ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది. ఆటలకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసి అందులో వివిధ క్రీడాంశాలకు కావాల్సిన సౌకర్యాలు, పరికరాలు, వస్తువులను సమకూర్చింది. ఒక్కో క్రీడా ప్రాంగణానికి కనిష్టంగా రూ.70 వేల నుంచి గరిష్టంగా రూ.2 లక్షల వరకు గత కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది. అప్పుడు ఉదయం, సాయంత్రం క్రీడాకారులు, వాకర్స్‌తో క్రీడా ప్రాంగణం సందడి ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటి నిర్వహణ గురించి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో క్రీడా ప్రాంగణంలో ఉన్న వస్తువులు విరిగిపోయి తుప్పుపట్టి దర్శనమిస్తున్నాయి. ప్రాంగణం అంతా ఏడాదిపాటు నిర్వహణ లేకపోవడంతో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నది. మరికొన్నిచోట్ల మందుబాబులకు అడ్డాగా మారాయి. సాయంత్రం కాగానే మందుబాబులు మద్యం తెచ్చుకోని సేవించడం నిత్యకృత్యమైంది. ఈ క్రమంలో క్రీడా ప్రాంగణం వైపు చూసేవారు కూడా కరువయ్యారు. దీని నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించడంతోపాటు సౌకర్యాలు కల్పించి మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు, యువకులు కోరుతున్నారు.

లొంగిపోయిన మహిళా మావోయిస్టు

వివరాలు వెల్లడించిన భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు

వివరాలు వెల్లడిస్తున్న భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ప్రగతి మైదానం, జనవరి 16 : మావోయిస్టు పార్టీ ఛత్తీస్‌గఢ్ కేర్లపాల్(దర్భా డివిజన్ కమిటీ)కి చెందిన ఏరియా కమిటీ సభ్యురాలు కలుము పాయి పార్టీ సిద్ధాంతాలపై అసంతృప్తి చెంది పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయనొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా పుల్బగాడె పోలీస్‌స్టేషన్ పరిధి పాల్య గ్రామానికి చెందిన కలుము 2009లో ఏరియా కమిటీలోని ములేర్ ఆర్‌పీసీ మిలీషియా సభ్యురాలిగా చేరింది. 2012లో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడు, ఎల్ఓఎస్ కమాండర్ రమేశ్ ఆధ్వర్యంలో దళ సభ్యురాలిగా పదోన్నతి పొంది, 2015 జూన్ వరకు సింగిల్ షాట్ రైఫిల్‌తో పనిచేసింది. అనంతరం కేర్లపాల్ ఎల్ఓఎస్ డిప్యూటీ కమాండర్‌గా పదోన్నతి పొంది 2017 వరకు పనిచేసింది. కేర్లపాల్ ఎల్ఎస్ మిలీషియా కమాండర్‌గా సైతం పనిచేసిన కలుము 2020లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది మిలీషియా కమాండర్‌గా ఎన్నికైంది. 2021 జూన్‌లో డివిజన్ కమిటీ సభ్యుడైన జగ్గు ఆధ్వర్యంలో కలుము పాయి కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడైన మడివి భీమా అలియాస్ మోహన్‌ను పెళ్లి చేసుకుంది. కలుము అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈమెపై రూ.4 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బంధువులు, స్నేహితుల ద్వారా వచ్చి లొంగిపోవచ్చని లేదా స్థానిక పోలీస్‌స్టేషన్ లేదా జిల్లా పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోవచ్చని పేర్కొన్నారు.

భద్రాద్రిలో స్వామివారికి రాపత్తు సేవ

రాపత్తు సేవలో స్వామివారు

భద్రాచలం, జనవరి 16: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం రామాలయం రోడ్డులో ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం వద్ద రాపత్తు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాది పురవీధుల్లో స్వామివారికి కోలాట నృత్యాల నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారి సన్నిధిలో రాపత్తు సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కొత్తగూడెం మహిళకు డల్లాస్‌లో కీలక పదవి

అనురాధ

రామవరం, జనవరి 16 : కొత్తగూడెంలో పుట్టి పెరిగి ఇక్కడే డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు హైదరాబాద్‌లో చదివి బెంగుళూరు, సింగపూర్, జపాన్, కెనడాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి చివరికీ యూఎస్ఏలో ఉద్యోగం చేస్తున్న మేకల అనురాధకు అక్కడ కీలక పదవి లభించింది. అక్కడే స్థిరపడి 2017లో తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డాలస్‌లో వలంటీర్‌గా చేరింది. అంకిత భావం, నిబద్ధతతో తన సత్తాను నిరూపించుకొని 2025లో అమెరికా దేశం డల్లాస్ నగరంలోని ప్రఖ్యాత సామాజిక సంస్థ అయిన టీపీఏడీకు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనురాధకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- **20న కలెక్టరేట్ల ముట్టడి**
- **25న భారీ బహిరంగ సమావేశం**
- **సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు**
- **నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ**

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- **జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన**
- **వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు**

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహాదేవ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,

ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63

(రూల్ 148(1) చూడండి)

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

మరియు

పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో

C.P. నం. 171/2011

తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)

నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని టైటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, **17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.

అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయింను విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 13 జనవరి 2025

సం/-

(U.K.సాహూ, ICLS)

అఫీషియల్ లిక్విడేటర్,

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,

హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్టు) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయన సతీమణి లారెన్ మహా కుంభ మేళాకు హాజరయ్యారు. ఆమె పేరును 'కమల'గా మార్చుకున్నారు. స్వామి కైలాసానంద గిరి వద్ద ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారు.

RELOADED VERSION FROM TODAY IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditond | MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి

PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | Cinépolis NANAKRAM GUDA లూలూ మాల్ - కూకట్‌పల్లి | AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్

PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | Cinépolis MALAKPET CCPL - మల్కాజ్‌గిరి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్

PVR గలేరియా - పంజాగుట్ట | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | Cinépolis DSL మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | MOVIETIME డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్

PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి

PVR పివిఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | AMB ఎఎంఆర్ - మౌలాలి | TIVOLI టివోలి - సికింద్రాబాద్

అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్ | వెంకటేశ్వర - మంచిర్యాల

MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్

MYTHRI కెపియస్ (అదిత్య) - ఖమ్మం 11.00AM | కమల 70 ఎ/సి - బైంసా

సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం | శాంతి 70 ఎ/సి - మరిపెడ

MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM | రంగ ఎ/సి - కోదాడ

పివిఆర్ వేణు - నిజామాబాద్ | దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్

Cinépolis MANTRA MALL మంత్రామాల్ - అత్తాపూర్ | INOX M.P.MALL - KACHIGUDA ఎం.పి.మాల్ - కాచిగూడ

Cinépolis SUDA SHALIBANDA సుధ - శాలిబండ | INOX BANJARA HILLS బినాక్స్ - బంజారాహిల్స్

INOX M.P.MALL - KACHIGUDA సత్వనెక్లిస్ మాల్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP